క్లుప్తంగా

'సమ్మె జయప్రదం చేయాలి'

ఖానాపూర్: బహుజన, వామపక్ష కార్మిక సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ పిలుపు మేరకు ఈనెల 16న గ్రామీణ భారత్‌బంద్ దేశవ్యాప్త సమ్మె జయప్రదం చేయాలని రైతు కూలీ సంఘం రాష్ట్ర నాయకుడు పసుపుల వెంకన్న కోరారు. ఆదివారం విలేకరులతో మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, కర్షక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ చేపట్టే సమ్మెలో అన్ని వర్గాల ప్రజలు పాల్గొనాలని కోరారు. స్వామినాథన్ కమిటీ సిఫార్సులు అమలు చేసి రైతు రుణ ఉపశమన చట్టం తీసుకురావాలని కోరారు.

కేంద్ర పథకాలపై అవగాహన

భైంసాటౌన్: పట్టణంలోని పద్మశాలి సంఘ భవనంలో బీజేపీ నాయకులు ఆదివారం బూత్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని కార్యకర్తలకు సూచించారు. ఆదిలాబాద్ ఎంపీగా బీజేపీ అభ్యర్థిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో రావుల పోశెట్టి, బాలాజీ సూత్రావే, నారాయణ, గంగాధర్, మోహన్ తదితరులున్నారు.

కొవ్వొత్తులతో అలేఖ్యకు నివాళి



ఖానాపూర్‌లో నివాళులర్పిస్తున్న నేతలు

ఖానాపూర్: పట్టణంలోని జగన్నాథ్‌రావు చౌరస్తాతోపాటు మండలంలోని సత్తన్‌పల్లి గ్రామాల్లో ఇటీవల హత్యకు గురైన అలేఖ్యకు ఆదివారం రాత్రి కొవ్వొత్తులతో నివాళులర్పించారు. పట్టణంలో భజరంగ్‌దల్, హిందూ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో, సత్తన్‌పల్లిలో దళిత, గిరిజన, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో పలువురు నాయకులు ఉన్నారు.

నూతన కార్యవర్గం

నిర్మల్‌చైన్‌గేట్: పట్టణంలోని నాయుడువాడ మార్కండేయ పద్మశాలి సేవా సంఘం కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు గౌరవ అధ్యక్షులు బాసరాములు తెలిపారు. ఆదివారం నిర్మల్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో సంఘం అధ్యక్షుడిగా సబ్బాని శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా సగం మోహన్‌దాస్, ఉపాధ్యక్షులుగా ఆడేపు అశోక్, సహ కార్యదర్శిగా కోమారి వెంకటరమణ, కోశాధికారిగా దుబ్బ నారాయణ, ఆడిటర్లుగా ముక్కెర వెంకట్, పాపేన భూమేశ్, సలహా సభ్యులుగా బాస విశ్వనాథ్, సిరిమల శ్రీనివాస్, లక్కవత్తుల శంకర్, దుంపేట నరసయ్య, కొమని రాములు, దుబ్బ లక్ష్మణ్, ప్రచార కార్యదర్శిగా దుంపేట సురేందర్‌ను ఎన్నుకున్నట్లు పేర్కొన్నారు.

విరాళం అందజేత

ఖానాపూర్: పట్టణంలోని సాయిబాబా ఆలయానికి శివాజీనగర్ కాలనీకి చెందిన ముత్యాల దేవకమ్మ కుటుంబసభ్యులు ఆదివారం రూ.21వేల విరాళం అందజేశారు. ఆలయ వార్షికోత్సవంలో భాగంగా ఆలయ కమిటీ అధ్యక్షుడు అంకం రాజేందర్, ప్రధాన కార్యదర్శి కొప్పుల ప్రదీప్, కమిటీ సభ్యులకు విరాళం అందజేశారు. కార్యక్రమంలో నాయకులు బక్కశెట్టి కిషోర్, ముత్యాల రాజురెడ్డి, రాజన్న, రాజేశ్వర్, కృష్ణ ఉన్నారు.

ఘనంగా ఉర్సు



ఉత్సవాల్లో మత పెద్దలు

నిర్మల్‌టౌన్: జిల్లా కేంద్రంలోని గాజులపేట్‌లో హజ్రత్ ఫరీద్ ఉద్దీన్ బాబా గంజ్ శిఖర్ ఉర్సు ఉత్సవాలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. కులమతాలకు అతీతంగా తరలివచ్చి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఖాజాబాబా, అజ్మత్, ముంతాజ్, రాహిల్, చంద్రయ్య, హాఫిజ్, ఫాహీం, ఆమీర్, అలీమ్ తదితరులు ఉన్నారు.

సన్మానం

ఖానాపూర్: మండలంలోని మస్కాపూర్ గ్రామానికి చెందిన అడ్వాల నగేశ్ ఆర్మీలో హవాల్దార్‌గా పని చేసి ఉద్యోగ విరమణ పొందారు. ఆదివారం గ్రామంలో మస్కాపూర్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నగేశ్‌ను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మునీందర్‌రాజు, చిలుకూరి రాములు, బలగం రాజన్న, చిలువేరి వెంకట్రాములు, అంబటి గంగన్న, ప్రకాష్, నజీర్, సుమన్, స్వామి, స్వప్న, మాజిద్, నర్సయ్య, శివ, దయానంద్, గిరి, ఉపేందర్ తదితరులు ఉన్నారు.

నిర్మల్‌కు తరలిన మహిళలు

భైంసాటౌన్: జిల్లా కేంద్రంలోని రెడ్డి ఫంక్షన్ హాల్‌లో ఆదివారం నిర్వహించిన మహిళా శక్తి సమ్మేళనానికి భైంసా నుంచి మహిళలు అధిక సంఖ్యలో తరలివెళ్లారు. పట్టణంలోని వేంకటేశ్వర ఆలయం వద్ద నుంచి ప్రత్యేక బస్సుల్లో నిర్మల్‌లో నిర్వహించిన సమ్మేళనానికి వెళ్లారు.

అమ్మవారికి బోనం



పోచమ్మ ఆలయానికి బోనంతో వెళ్తున్న మహిళ



నిర్మల్‌లోని శాంతినగర్ పోచమ్మ ఆలయంలో పూజలు చేస్తున్న భక్తులు

అమ్మ తల్లి..తమను సల్లంగా చూడమ్మా అంటూ ఆదివారం జిల్లాలోని పలు ప్రాంతాల్లో గ్రామదేవతలకు భక్తిశ్రద్ధలతో చలిబోనాలను నైవేద్యంగా సమర్పించారు. చలిబోనం అంటే ముందు రోజు రాత్రి తలస్నానం అనంతరం నైవేద్యం వండి ఉదయం అమ్మవారికి సమర్పించడం. పాడి పంటలు, పశువులతోపాటు తమను ఆయురారోగ్యాలతో ఉంచాలని ప్రజలు వేడుకున్నారు. నిర్మల్‌లోని బుధవార్‌పేట్ పోచమ్మ, మంజులాపూర్ మహాలక్ష్మి పోచమ్మ, బంగల్‌పేట్ మహాలక్ష్మి పోచమ్మ, కురన్నపేట్ పోచమ్మ, శాస్త్రీనగర్ మారెమ్మ, శాంతినగర్ పోచమ్మ, ప్రియదర్శినినగర్ పోచమ్మ, ద్యాగవాడ సారగమ్మ, ఊర పోచమ్మ ఆలయాల్లో భక్తులు అమ్మవారికి బోనాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. బోనం సమర్పించి.. చేపలు తినాలనే ఆనవాయితీ ఉండటంతో చేపల మార్కెట్లు రద్దీగా మారాయి. ఖానాపూర్ ముత్యాల పోచమ్మ ఆలయం, దిలావర్‌పూర్ బద్దిపోచమ్మ ఆలయం, సారంగపూర్ మండలంలో ముత్యాల పోచమ్మ, మహాలక్ష్మీ ఆలయాలు, సోన్, కుంటాల, లక్ష్మణచాంద మండలాలతోపాటు గ్రామాల్లో గ్రామదేవతలకు భక్తిశ్రద్ధలతో చలిబోనాలు సమర్పించారు. – సాక్షి నెట్‌వర్క్



ఖానాపూర్: దిలావర్‌పూర్‌లో పూజలు చేస్తున్న భక్తులు



కుంటాలలో నెత్తిన బోనాలతో ఆలయానికి వెళ్తున్న మహిళలు



లక్ష్మణచాంద : నర్సాపూర్‌లో బోనాలతో వెళ్తున్న మహిళలు



సోన్: న్యూవెల్మల్‌లో బోనాలతో మహిళలు



నిర్మల్‌లో రద్దీగా బోయవాడ చేపల మార్కెట్



లోకేశ్వరంలో బోనాలతో వెళ్తున్న మహిళలు

'విద్యారంగానికి కేటాయింపులు హర్షణీయం'

భైంసాటౌన్: రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్‌లో విద్యారంగానికి రూ.21,389 కోట్లు కేటాయించడం హర్షణీయమని ఎస్‌ఎస్‌యూఐ జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షుడు అంజద్‌షేక్ ఆదివారం ఒక ప్రకటనలో అన్నారు. గత ప్రభుత్వం విద్యారంగాన్ని నిర్లక్ష్యం చేసిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం విద్యారంగ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తుందని.. విద్యార్థులకు స్కాలర్‌షిప్, రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించేలా ప్రభుత్వం చొరవ చూపాలని కోరారు.

నామమాత్రంగా పేదలకు బడ్జెట్ కేటాయింపు

ఖానాపూర్: కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో పేదల సంక్షేమానికి నామమాత్రపు కేటాయింపులు చేసిందని ఎంసీపీఐ జిల్లా సహాయ కార్యదర్శులు పీటర్, సురేందర్ అన్నారు. ఆదివారం పట్టణంలో విలేకరులతో మాట్లాడారు. రైతులు, బీసీలు, పేదల సంక్షేమాన్ని విస్మరించిందన్నారు. కాంగ్రెస్ పార్టీ వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో ఓటమి పాలవడం ఖాయమని పేర్కొన్నారు.

అధికారుల బదిలీ

లక్ష్మణచాంద: లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా పలువురు అధికారులు ఆదివారం బదిలీ అయ్యారు. అందులో భాగంగా మండల ఎంపీడీవో శేఖర్ బదిలీ అయినట్లు తెలిసింది. 2021 సెప్టెంబర్ 22న లక్ష్మణచాందకు వచ్చిన ఎంపీడీవో ఇక్కడ 28 నెలల 19 రోజులు విధులు నిర్వహించారు. బదిలీపై ఆదిలాబాద్ జిల్లాకు వెళ్లనున్నారు.

నిర్మల్: దస్తురాబాద్ మండలంలో విధులు నిర్వర్తిస్తున్న తహసీల్దార్ ఎండీ.జకీర్, డిప్యూటీ తహసీల్దార్ తెంగారావ్, ఎంపీడీవో విజయ్‌భాస్కర్‌రెడ్డిని బదిలీ చేస్తూ ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీచేశారు. ఎంపీడీవో, డిప్యూటీ తహసీల్దార్‌ను నిజామాబాద్ జిల్లాకు, తహసీల్దార్‌ను కలెక్టర్ కార్యాలయానికి బదిలీ చేశారు.

'గృహజ్యోతి' దరఖాస్తుల పరిశీలన

భైంసాటౌన్: 200 యూనిట్లలోపు ఉచిత విద్యుత్ కోసం గృహజ్యోతిలో భాగంగా వచ్చిన దరఖాస్తులను విద్యుత్ అధికారులు ఆయా ప్రాంతాల వారీగా పరిశీలిస్తున్నారు. ఆదివారం కిసాన్‌గల్లీ, మదీనాకాలనీ, ఓవైసీనగర్, నర్సింహ కల్యాణ మండపం, గణేశ్‌నగర్ మున్నూరుకాపు సంఘంలో దరఖాస్తులు పరిశీలించారు. సోమవారం పాండ్రిగల్లి, కుంట ఏరియా, గోపాల్‌నగర్, ఫైర్‌స్టేషన్, నర్సింహాకల్యాణ మండపం, పంజేషచౌక్, సినిమా థియేటర్, వినాయక్ నగర్ ప్రాంతాల్లో దరఖాస్తులు పరిశీలించనున్నట్లు అధికారులు తెలిపారు.

ప్రతీ గ్రామాన్ని అభివృద్ధి చేస్తాం

- ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు

కడెం: ప్రజా ప్రభుత్వంలో నియోజకవర్గంలోని ప్రతీ గ్రామాన్ని అభివృద్ధి చేస్తామని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు అన్నారు. ఆదివారం మండలంలోని కొండుకూర్, కన్నాపూర్, పెద్దబెల్లాల్, చిన్నబెల్లాల్, పాండ్వపూర్, అంబారిపేట్ గ్రామాల్లో సీసీ రోడ్ల పనులకు భూమిపూజ చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజవర్గ ప్రజలు సమస్యలుంటే నేరుగా తననే సంప్రదించాలని సూచించారు. కార్యక్రమంలో తహసీల్దార్ సుజాత, ఎంపీడీవో వెంకటేశ్వర్లు, యూత్ కాంగ్రెస్ జిల్లా



కొండుకూర్‌లో పనులు ప్రారంభిస్తున్న బొజ్జు

అధ్యక్షుడు సతీశ్‌రెడ్డి, ఎంపీటీసీ దేవేంద్ర, మాజీ వైస్ ఎంపీపీ సంతోశ్‌రెడ్డి, వాజీద్‌ఖాన్, శంతన్‌రెడ్డి, సాగర్, భూషణం, సత్యంచారి తదితరులు ఉన్నారు.

దస్తురాబాద్ మండలంలో..

నిర్మల్: దస్తురాబాద్ మండలంలోని బుట్టాపూర్, రేవోజీపేట, మున్యాల, భూత్కూర్, దస్తురాబాద్, ఆకొండపేట, దేవునిగూడెం గ్రామాల్లో సీసీరోడ్లు, డ్రైయినేజీల నిర్మాణాలకు ఎమ్మెల్యే భూమిపూజ చేశారు. వారి వెంట కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దుర్గం మల్లేశ్, ఎంపీడీవో విజయ్‌భాస్కర్‌రెడ్డి, ఎంపీవో అనిల్, నాయకలు నరేశ్‌రెడ్డి, వెంకటేశ్, కొమురవెల్లి, రంజిత్, రమేశ్‌రావ్, దశరథ్, శ్రీనివాస్, రాజేందర్, శ్రీధర్, గంగన్న, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

ఆలయాల అభివృద్ధికి పాటుపడతా

ముధోల్: నియోజకవర్గంలోని ఆలయాల అభివృద్ధికి పాటుపడతానని ముధోల్ ఎమ్మెల్యే రామారావ్ పటేల్ అన్నారు. ఆదివారం మండంలోని తరోడా గ్రామంలో మహాలక్ష్మీ పోచమ్మ ఆలయ పునఃప్రారంభోత్సవ కార్యక్రమం వైభవంగా నిర్వహించారు. గ్రామస్తులు ఆలయానికి తరలివచ్చి మొక్కులు తీర్చుకున్నారు. ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే రామారావ్ పటేల్ హాజరై ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. మన సంస్కృతీ, సంప్రదాయాలను పరిరక్షించుకోవాలన్నారు. భక్తి భావంతోనే గ్రామాల్లో ఐక్యత పెంపొందుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ సర్సాగౌడ్, మాజీ సర్పంచ్ రవి, బాసర జెడ్పీటీసీ వసంత రమేశ్, మాజీ సర్పంచ్ రామచందర్, సాయిలు,



తరోడాలో పూజలు చేస్తున్న ముధోల్ ఎమ్మెల్యే రామారావ్ పటేల్

శ్రీధర్‌పటేల్ తదితరులు పాల్గొన్నారు.

విశ్రాంత ఉద్యోగుల సంక్షేమానికి కృషి

ముధోల్: విశ్రాంత ఉద్యోగుల సంక్షేమానికి తన వంతు కృషి చేస్తానని ముధోల్ ఎమ్మెల్యే రామారావ్ పటేల్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో నిర్వహించిన విశ్రాంత ఉద్యోగుల ఆత్మీయ అభినందన సభ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. సంఘ భవనానికి కామన్ డెవలప్‌మెంట్ ద్వారా నిధులు మంజూరు చేస్తామన్నారు. బాసరలో గెస్ట్ హౌజ్ నిర్మాణానికి స్థలం కేటాయించాలని కోరగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని పేర్కొన్నారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి అసెంబ్లీలో తన వాణిని వినిపిస్తానని అన్నారు. కార్యక్రమంలో రిటైర్డ్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు ఎంసీ లింగన్న, ముధోల్ అధ్యక్షులు మోహన్‌రెడ్డి, బాసర జెడ్పీటీసీ వసంత రమేశ్, బాసర ఎంపీపీ విశ్వనాథ్‌పటేల్, ఉద్యోగుల సంఘం బాధ్యులు, విశ్రాంత ఉద్యోగులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా టీజీ సెట్



భైంసాలోని పరీక్ష కేంద్రం వద్ద విద్యార్థులు, వారి తల్లిదండ్రులు

సారంగాపూర్: సాంఘిక సంక్షేమ గురుకులాల్లో ఐదో తరగతిలో చేరేందుకు ఆదివారం నిర్వహించిన ప్రవేశపరీక్ష(టీజీసెట్) ప్రశాంతంగా ముగిసింది. మండలంలోని జామ్ సాంఘీక సంక్షేమశాఖ బాలికల గురుకులంలో పరీక్షా కేంద్రం ఏర్పాటు చేశారు. 504మంది విద్యార్థులకు గాను 487మంది హాజరైనట్లు ప్రిన్సిపాల్ రమాకల్యాణి తెలిపారు.

భైంసాటౌన్: పట్టణంలోని నిర్మల్‌రోడ్డులో ఉన్న టీఎస్‌డబ్ల్యూ గురుకుల బాలికల పాఠశాలలో ఉదయం 11 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు పరీక్ష నిర్వహించారు. 408 మంది విద్యార్థులకు గాను 390 మంది పరీక్షకు హాజరైనట్లు ప్రిన్సిపాల్ సుమలత తెలిపారు.



సోన్: లెఫ్ట్‌పోచంపాడ్ కేంద్రంలో పరిశీలిస్తున్న వైస్ ప్రిన్సిపాల్ ప్రేమలత

సోన్: మండలంలోని లెఫ్ట్ పోచంపాడ్ సాంఘిక సంక్షేమ గురుకులంలో ప్రవేశపరీక్ష ప్రశాంతంగా ముగిసినట్లు ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ ప్రేమలత తెలిపారు. ఏ.సెంటర్‌లో 442 మంది విద్యార్థులకు 410 మంది హాజరవగా.. 32 గైర్హాజరయ్యారు. బి.సెంటర్‌లో 240 మంది విద్యార్థులకు 226 మంది హాజరవగా 14 మంది గైర్హాజరైనట్లు పేర్కొన్నారు. ఏ సెంటర్ చీఫ్ సూపరింటెండెంట్‌గా ప్రేమలత, బి.సెంటర్‌కు భాస్కర్ విధులు నిర్వర్తించారు.

కుంటాల: స్థానిక ఆదర్శ పాఠశాలలో ప్రవేశపరీక్షకు 26 మంది విద్యార్థులు గైరాజరైనట్లు కేంద్రం చీఫ్ సూపరింటెండెంట్‌లు శ్రీనివాస్ ప్రసాద్, శ్రీకాంత్ తెలిపారు.

ఘనంగా ప్రతిష్ఠాపన

ఖానాపూర్: మండలంలోని గోసంపల్లె గ్రామంలో శ్రీమల్లన్న ద్వయాహ్నిక ప్రతిష్టాపన మహోత్సవం ఆదివారం కనుల పండువగా నిర్వహించారు. ఈసందర్భంగా కర్మణాపుణ్యాహవచనం, గర్భాలయ శుద్ధి, గర్త సంస్కారం, బీజనవరత్న వ్యాసములు, మల్లన్న యంత్రస్థాపన, విగ్రహస్థాపన, ప్రాణప్రతిష్ఠ, హోమాలు, మహాపూర్ణాహుతి తదితర కార్యక్రమాలు చేపట్టారు. అర్చకులు పిసుపాటి రేవంత్‌శర్మ ఆధ్వర్యంలో పూజలు నిర్వహించారు. అనంతరం పస్తం నరేశ్ ఆధ్వర్యంలో అన్నదానం చేశారు.

బడ్‌గాంలో..

భైంసారూరల్: మండలంలోని బడ్‌గాం గ్రామంలో హనుమాన్ ఆలయంలో ఆంజనేయుడి విగ్రహాన్ని ప్రతిష్ఠించారు. ఆదివారం భైంసాకు చెందిన బబ్రు మహరాజ్ ఆధ్వర్యంలో పండితుల బృందం ప్ర త్యేక పూజలు, హోమం చేసి విగ్రహాన్ని ప్రతిష్ఠించా రు. బీజేపీ నాయకులు మోహన్‌రావుపటేల్, గావ్‌చలో అభియాన్ నియోజకవర్గ కన్వీనర్ బోస్లే బా జీరావు తదితరులు వేడుకల్లో పాల్గొన్నారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు.

దీన్‌దయాల్ అడుగుజాడల్లో నడవాలి

నిర్మల్‌చైన్‌గేట్: దీన్‌దయాల్ అడుగుజాడల్లో నడవాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు అంజు కుమార్‌రెడ్డి అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని బీజేపీ కార్యాలయంలో పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ 56వ వర్ధంతి నిర్వహించారు. ఈసందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జనసంఘ్‌కు సిద్ధాంతాలు లేవన్న వారి నోళ్లు మూయించడానికి ఏకాత్మతా మానవతా వాదం అనే సిద్ధాంతం ప్రతిపాదించారని పేర్కొన్నారు. కార్యక్రమంలో పార్లమెంట్ కన్వీనర్ అయ్యన్నగారి భూమయ్య, రాష్ట్ర నాయకులు రావుల రాంనాథ్, జిల్లా ప్రధాన



నివాళులర్పిస్తున్న బీజేపీ నాయకులు

కార్యదర్శి సామ రాజేశ్వర్‌రెడ్డి, శ్రీరామోజు నరేశ్, అయ్యన్నగారి రాజేందర్, ప్రకాశ్, రచ్చ మల్లేశ్, ఒడ్నాల్ రాజు, హనుమంత రాజు పాల్గొన్నారు.

పీవీ సేవలకు తగిన గుర్తింపు

నిర్మల్: ప్రధానమంత్రిగా, బహుభాషా కోవిదుడిగా దేశానికి పీవీ నర్సింహారావు చేసిన సేవలకు తగిన గుర్తింపు దక్కిందని కరణంనియోగి బ్రాహ్మణసంఘం సభ్యులు పేర్కొన్నారు. పీవీకి కేంద్రం భారత రత్న ప్రకటించడంపై హర్షం వ్యక్తం చేస్తూ చేశారు. తమ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం జిల్లాకేంద్రంలోని శాంతినగర్ చౌరస్తాలో పీవీ నర్సింహారావు విగ్రహానికి నివాళులర్పించారు. బ్రాహ్మణసంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కిశోర్ కొట్లేకర్, కరణంనియోగి సంఘం జిల్లా అధ్యక్షుడు పి.రమేశ్‌రావు, ఉద్యోగ, విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు రాజేశ్వర్



పీవీ విగ్రహానికి నివాళులర్పిస్తున్న సభ్యులు

పాండే, ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్‌రావు దేశ్‌పాండే, సభ్యులు గోవింద్‌రావు, శ్రీకిషన్, పద్మదేశ్‌పాండే, భీమ్‌రావు, సంతోష్, చైతన్య పాల్గొన్నారు.

పూడిక తీయించిన కౌన్సిలర్

ఖానాపూర్: పట్టణంలోని ఐదో వార్డు పరిధి టవర్స్ కాలనీ సమీపంలోని సదర్మాట్ కాలువ పక్కన డ్రెయినేజీలో పేరుకుపోయిన పూడికను ఆదివారం కౌన్సిలర్ పరిమి లత సురేశ్ సొంతంగా రూ.20 వేలు వెచ్చించి తీయించారు. డ్రెయినేజీల్లో దోమలు వృద్ధి చెంది జ్వరాల బారిన పడుతున్నామని కాలనీవాసులు తమ దృష్టికి తీసుకురావడంతో చర్యలు చేపట్టినట్లు కౌన్సిలర్ పేర్కొన్నారు. పొక్లెయినర్‌తో 400 మీటర్ల పొడవు, 5 ఫీట్ల వెడల్పుతో డ్రెయినేజీలోని పూడిక, పిచ్చిమొక్కలను తొలగించారు.



పూడిక తీయిస్తున్న నాయకులు

తొంటి శ్రీనివాస్, మింగు రాము, కాశవేని ప్రశాంత్, అన్వర్‌ఖాన్, విశ్వకల్యాణ్ తదితరులున్నారు.

నేడు మార్కండేయ జయంతి

కుంటాల: మండలంలోని కల్లూర్, కుంటాల గ్రామాల్లో సోమవారం మార్కండేయ జయంతి నిర్వహిస్తున్నట్లు పద్మశాలి సంఘం మండల కన్వీనర్ గుద్దేటి గంగాధర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వేడుకలను విజయవంతం చేయాలని కోరారు.

పట్టివేత

కుంటాల: మండలంలోని కల్లూర్ గ్రామ 61వ జాతీయ రహదారిపై నిబంధనలకు విరుద్ధంగా ట్రాక్టర్‌లో ఇసుకను తరలిస్తుండగా ఆదివారం పట్టుకున్నట్లు ఎస్సై హన్మాండ్లు తెలిపారు. పట్టుకున్న ట్రాక్టర్‌ను తహసీల్దార్‌కు అప్పజెప్పినట్లు పేర్కొన్నారు.